వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
బుధవారం, 22 నవంబరు, 2023



## పులిమామిడిలో వర్కటంకి అపూర్వ స్పందన

మఖ్తల్ నవంబర్ 21 వాయిస్ టుడే ప్రతినిధి ఉట్కూరు మండల పరిధిలోని పులిమామిడి గ్రామంలో మక్తల్ బీఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వీజెఆర్ ఫౌండేషన్ అధినేత వర్కటం జగన్నాథ్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిరుపేదలను ఆదుకునేందుకు విజెఆర్ ఫౌండేషన్ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు ఎన్నికలతో పనిలేదని నిరంతరం పేద ప్రజల కోసం సేవ చేస్తూనే ఉంటానని అన్నారు పదవి ఉంటే ఎక్కువ గా నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేసుకోవడానికి ఆస్కారం ఉంటుందన్నారు కావున మీరంతా ఒక్కసారి వర్కటం జగన్నాథ్ రెడ్డికి అవకాశం కల్పిస్తే మీ గ్రామాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తానని అన్నారు, అనంతరం 250 మంది కార్యకర్తలు బీఎస్పీ పార్టీలో చేరారు వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.



## కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలి

### - ఎన్నికల ఇంచార్జ్ ఈరవత్రి అనిల్

దోమకోండ నవంబర్ 21 (వాయిస్ టుడే): కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని. చేతి గుర్తుపై ఓటు వేసి పిసిసి రాష్ట్ర అధ్యక్షుడు కామారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి రేవంత్ రెడ్డి తరపున ప్రచారం నిర్వహించిన. ప్రముఖ వ్యాపారవేత్త తిమ్మయ్య గారి వేణుగోపాల్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే దోమకొండ, బిబిపెట్ ,బిక్కనూర్ మండలాలను దత్తత తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఆయా మండలాలలో నివాస భవనాలతో పాటు. పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం గ్రామాలలో భారీ ర్యాలీ నిర్వహించి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇంచార్జ్ ఈరవత్రి అనిల్, జనగామ సర్పంచ్ పాత రాజు, ఆయా గ్రామాల నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## చదువుకొని జ్ఞానంతోనే సంపాదిద్దాం

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా: జడ్చర్ల: డాక్టర్ బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బ్యూటీషియన్ సర్టిఫికెట్ కోర్స్ నేటితో పూర్తయింది. ప్రపంచీకరణలో అందం ప్రాధాన్యత పెరిగింది. ఇది రోజు రోజుకి ఒక గొప్ప వ్యాపారంగా పుంజుకుంటుంది. సమకాలీన మార్కెట్లో నిలదొక్కుకోవడానికి చదువుతూనే సంపాదించడానికి విద్యార్థులకు ఒక సర్టిఫికెట్ కోర్స్ ఆవశ్యకతను కళాశాల ప్రిన్సిపల్ డా.అప్పియ చిన్నమ్మ గుర్తించారు. బ్యూటిషన్ కోర్స్ ప్రారంభించమని మహిళా సాధికారత విభాగ కన్వీనర్ ఎన్. సుభాషిణిని కోరారు. ఆ విధంగా మొదలైన బ్యుటీషియన్ సర్టిఫికెట్ కోర్స్ రెండవ బ్యాచ్ ఈరోజుతో పూర్తయింది. మొత్తం 60 కి పైగా విద్యార్థులు ఈ కోర్స్ తో లబ్ధి పొందారు. బ్యూటిషన్ యశస్విని ఈ కోర్సుకి శిక్షకురాలిగా వ్యవహరించారు. తన బ్యూటీ పార్లర్ మూసి మరీ ఈ శిక్షణ ఇస్తున్నాననీ, తనకు ఆర్థిక నష్టం జరిగినా ఇంతమంది విద్యార్థులకు స్వావలంబన కలిగిస్తున్నందుకు తనకు కలిగే తృప్తి దేనికీ సాటిరాదన్నారు.రాత మరియు ప్రాక్టికల్ పరీక్షలు పూర్తి చేసిన విద్యార్థులకు ప్రిన్సిపల్ మహిళా సాధికారత విభాగ సభ్యులు సర్టిఫికెట్లు అందజేసినారు. శిక్షణ పొందిన విద్యార్థులు తమ అనుభవాలను వెల్లడిస్తూ ఉచితంగా ఇంత విలువైన కోర్సుని చేసే అవకాశం ఇచ్చిన కళాశాల ప్రిన్సిపల్ డా.అప్పియ చిన్నమ్మ కి కృతజ్ఞతలు తెలియజేశారు. చదువుతోపాటు బ్యుటీషియన్ శిక్షణ అందడం ద్వారా తమలో ఆత్మస్థైర్యం పెరిగిందని స్వయంగా సంపాదించి తమ చదువులకు ఫీజులను చిన్ని చిన్ని ఖర్చులను స్వయంగా తీర్చుకోగలుగుతున్నామని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత విభాగం సభ్యులు డా. కె. మంజుల కె. నీరజ, కె. సుభాషిణి,డా. కె. మంజుల, కె.లత, అనిత,భార్గవి లత, మాధవి, శ్రావణి, వనిత, విజయలక్ష్మి, జగన్, బాలరాజు, విఠల్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మంచి నాయకున్ని ఎన్నుకోండి.

### కాలకల్ గ్రామంలో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని బిజెపి నాయకుల ఇంటింటా విస్తృత ప్రచారం.



మెదక్ తూప్రాన్ నవంబర్ 21 వాయిస్ టుడే ప్రతినిధి :- భారతీయ జనతా పార్టీ గజ్వేల్ అసెంబ్లీ అభ్యర్థి ఈటెల రాజేందర్ కు మద్దతుగా కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని మనోహరాబాద్ మండల్ మేజర్ గ్రామ పంచాయితి కాళ్ళకల్ గ్రామంలో ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లిరాష్ట్ర సర్పంచుల ఫోరమ్ ఉపాధ్యక్షులు,కాళ్ళకల్ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్ హాజరై ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిరంతరం ప్రజల అందుబాటులో ఉండే వ్యక్తి, ప్రజా సమస్యలు తెలిసిన వ్యక్తి ఆపదలో ఉంటే పిలిచే వ్యక్తి మన రాజేందర్ అన్న అని తెలంగాణ రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాలకు పేదల పెన్నిధి మంచి పేరున్న వ్యక్తి అని నిరంతరం అందుబాటులో ఉండే వ్యక్తి అని రాజేందర్ అన్నకు మద్దతుగా కమలం పువ్వు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని బిజెపి నాయకులు గ్రామస్తులకు ఇంటింటా ప్రచారం నిర్వహించారు.

## కేటీఆర్ రోడ్ షో మహిళలు యువకులు అభిమానంతో తరలివచ్చిన ప్రజలు విజయవంతం



ముస్తాబాద్ నవంబర్. 21 (వాయిస్ టుడే ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా : ముస్తాబాద్ మండల కేంద్రంలోని మండల ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్, రోడ్ షో నిర్వహించారు, భారీగా మహిళలు వృద్ధులు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు,ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ అప్పుడు ముస్తాబాద్ ఎలా ఉండే ఇప్పుడు ముస్తాబాద్ ఎలా ఉంది ఆలోచన చేయండని కోరారు, టిఆర్ఎస్ ప్రభుత్వం వస్తే వచ్చే మూడు నాలుగు నెలల్లో డిగ్రీ ప్రభుత్వం కళాశాల, మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు, చేయూత , భాగ్యలక్ష్మి, ఇలా అనేక సంక్షేమ పథకాలు అందిస్తూ నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తానని అన్నారు, 24 గంటల కరెంటు కావాలా? 3 గంటల కరెంటు కాంగ్రెస్ పాలన కావాలా? అని ప్రశ్నించారు, ఎలక్షన్ రాగానే వాళ్ళు వీళ్ళు చెప్పేది నమ్మొద్దు అని అన్నారు, మస్ఫూర్తిగా ఆలోచన చేసి నాకు ఓటు వేయండని అభ్యర్థించారు, వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు,




## కేటీఆర్ రోడ్ షోలో పెద్ద ఎత్తున తరలివచ్చిన మహిళలు



ముస్తాబాద్ నవంబర్ .21 (వాయిస్ టుడే ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో పెద్ద ఎత్తున రోడ్ షో లో ప్రతి ఒక్కరూ పాల్గొని ఈ యొక్క రోడ్ షో ను విజయవంతం చేయడం జరిగినది. కేటీఆర్ రోడ్ షో లో పాల్గొని విజయవంతం చేసిన ముస్తాబాద్ మండల ప్రజలకు మరియు ప్రజా ప్రతినిధులకు మహిళా ప్రజా ప్రతినిధులకు బీఆర్ఎస్ కుటుంబ సభ్యులకు మరియు బిఆర్ఎస్. వి.యువజన విద్యార్థి విభాగం నాయకులకు యూత్ నాయకులకు అన్నదమ్ములకు అక్క చెల్లెలకు అమ్మలకు అవ్వలకు తాతలకు పేరుపేరు నా ప్రత్యేక ధన్యవాదాలు

## హన్మంత్ షిండే సొంత గ్రామంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



కామారెడ్డి / జుక్కల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 21 ( వాయిస్ టుడే ) కామారెడ్డి జిల్లా : జుక్కల్ నియోజకవర్గం లో జుక్కల్ మండలంలోని శక్తి నగర్, మతుర తండా, డోన్గావ్ గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న జుక్కల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోట లక్ష్మీ కాంతారావు కి ఘన స్వాగతం పలికిన గ్రామ ప్రజలు. డోన్గావ్ గ్రామంలో యాదవ సోదరుల ఆత్మీయ కలయికతో గొంగడి వేసుకొని మేక పిల్లను ఎత్తుకున్న తోట లక్ష్మీ కాంతారావు.. ఈ సందర్భంగా అనంతరం లక్ష్మీ కాంతారావు మాట్లాడుతూ.... హన్మంత్ షిండే పదిహేను ఏళ్ల పాలనలో జుక్కల్ ఎంతో వెనకబడిందని ఆవేదన వ్యక్తం చేశారు. పనులు చేయడం చేతకాని అసమర్థుడికి ఈ ఎలక్షన్స్ లో బుద్ధి చెప్పి తరిమికొడదాం అని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి పేదవాడికి ఇళ్లు కట్టిస్తాం, రైతులందరికీ రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తాం,కొత్త రేషన్ కార్డులు ఇస్తాం, రైతుల భూములకు రక్షణ కల్పించే విధంగా నూతన రెవెన్యూ వ్యవస్థను తీసుకొచ్చి కొత్త పాసు బుక్కులు ఇస్తామని హామీ ఇచ్చారు. అనంతరం హన్మంత్ షిండే సొంత గ్రామం డోన్గావ్ లో ఎస్సీ కాలనీ నుండి తోట లక్ష్మీ కాంతారావు గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు జరిగాయి...

## సంపద సృష్టించి ప్రజలకు పంచడమే ఇందిరమ్మ రాజ్యం

**40 వేల నుండి 50 వేల మెజారిటీతో మధిరలో గెలుస్తా...**

**మధిర నియోజకవర్గం, ముదిగొండ మండలం, బాణాపురం గ్రామం.**

**సీఎల్పీ నేత భట్టి విక్రమార్క కామెంట్స్**



నవంబర్ 21 వాయిస్ టుడే: రాయేదో రత్నమేదో ప్రజలకు తెలుసు. భట్టి విక్రమార్క రత్నం లాంటి మనిషి కాబట్టే మధిర ప్రజలు మూడుసార్లు గెలిపించారు. కేసీఆర్ అనే ఓ బండ రాయిని.. రత్నం అనుకుని పదేళ్లు నెత్తిన పెట్టుకున్న ప్రజలు బండకేసి బాధడానికి రెడీ అవుతున్నారు వంద మంది కేసీఆర్ వచ్చి మీటింగ్లు పెట్టిన మధిర ప్రజలను కొనలేరు

నువ్వు (కేసీఆర్) మీ కొడుకు మీ అల్లుడు నీ బిడ్డ ఎవరు వచ్చి ఎన్ని కుట్రలు చేసినా భట్టిని ఏం చేయలేరు. ఇప్పుడే కాదు.. గతంలోనూ నన్ను ఓడించాలని కేసీఆర్ ఇలాగే ప్రయత్నించారు.. కానీ సఫలం కాలేకపోయారు.ల రాష్ట్రానికి దశా దిశా నిర్దేశం చేసే వ్యక్తిని గెలిపించాలని మధిర ప్రజలు కోరుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీకి కేవలం 20 సీట్లే వస్తాయని కేసీఆర్ భావిస్తే.. కాకిలా ఎందుకు తిరుగుతున్నారు. నన్ను గెలిపించండి.. నా అభ్యర్థిని గెలిపించండని కేసీఆర్ లెక్కకు మిక్కిలిగా సభలు పెడుతున్నారు. తానే గజ్వేల్లో గెలవలేనని కామారెడ్డి వెళ్లిన కేసీఆర్.. కాంగ్రెస్ ఓడిపోతుందని చెప్పడం హాస్యాస్పదం.

**కేసీఆరుకే దిక్కులేదు.. కేసీఆర్ పెట్టిన అభ్యర్థి మధిరలో ఏం గెలుస్తారు..?**

రాష్ట్రానికి దశ దిశా నిర్దేశించే వాళ్లు మధిర నుంచి ఎన్నికవ్వాలని మా ప్రజలు కోరుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ 75 స్థానాలకు పైగా విజయం సాధించబోతున్నది

తెలంగాణ సీఎం ఎవరో మా అధిష్టానం నిర్ణయిస్తుంది. ఇందిరమ్మ రాజ్యం అంటే అభివృద్ధి సంక్షేమం, సంస్కరణ తీసుకొచ్చి భూములు పంచడం హరిత విప్లవం శ్వేత విప్లవం నీలి విప్లవంతో దేశాన్ని అభివృద్ధి చేశారు. దేశంలో ఆర్థిక అసమానతలు తొలగించడానికి ఇందిరమ్మ రాజ్యంలోనే 20 సూత్రాలు తెచ్చారు. ఇందిరమ్మ రాజ్యం అంటేనే ఇండ్లు ఫీజు రియంబర్స్మెంట్ ఆరోగ్యశ్రీ ఉపాధి హామీ పని పింఛన్లు బ్యాంకుల జాతీయకరణ మిశ్రమాధిక విధానాలు బహుళార్థక సాధక ప్రాజెక్టులు ఇలా అనేక ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయి. సంపద సృష్టించి ప్రజలకు పంచడమే ఇందిరమ్మ రాజ్యం

బాంచన్ దొర అని వారిని బానిసలనుంచి విముక్తి చేసి నిటారుగా నిలబెట్టింది ఇందిరమ్మ రాజ్యం ఇందిరమ్మ రాజ్యం వద్దని ఫ్యూడలిస్టుల రాజ్యంలోకి తీసుకొని వెళ్లాలని అనుకుంటున్నావా కేసీఆర్? సీఎంగా ఉండి కేసీఆర్ ఫాం హౌస్ కే పరిమితం అయ్యారు. సీఎల్పీ నేతగా నా నియోజకవర్గంలో సమస్యలను పరిష్కరిస్తూనే రాష్ట్ర సమస్యల పరిష్కారానికి ప్రయత్నించాను. దళిత బంధు అమలు విషయంలో కేసీఆర్ నన్ను ఆహ్వానించింది నిజం కాదా..? దళిత బంధు అమలు విషయంలో నేను సూచనలు చేసింది నిజం కాదా..? లిదళిత బంధును కేసీఆర్ ఓట్ల కోణంలో మాత్రమే చూశారు. భట్టి విక్రమార్కకు భయపడే ముఖ్యమంత్రి కేసీఆర్ మధిరకు దళిత బంధు ఇచ్చారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను లెక్కలతో సహా అసెంబ్లీలో నిలదీయడంతో దళిత బంధు తెచ్చారు. విద్యుత్ ఉత్పత్తికి కేసీఆర్ చేసిందేమిటీ..? గత కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్మాణం చేసిన పౌర ప్రాజెక్టుల వల్ల ఇప్పుడు కరెంటు కొరత లేదు తెలంగాణ రాష్ట్ర విభజన సమయంలో శ్రీమతి సోనియా గాంధీ రాష్ట్రానికి నాలుగు శాతం ఎక్కువగా కరెంటు కేటాయించింది కెసిఆర్ ప్రారంభించిన భద్రాద్రి యాదాద్రి ఇప్పటికీ ప్రొడక్షన్ ప్రారంభం కాలేదు. మరి కరెంటు ఎక్కడినుంచి తెచ్చి కేసీఆర్ ఇస్తున్నాడు. తానే కరెంటు ఇస్తున్నానని గొప్పలు చెప్పడం విడ్డూరంగా ఉంది. ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి సీఎం కేసీఆర్ అడ్డగోలుగా అబద్ధాలు చెప్పడం సరికాదు. సంపదను సృష్టించి పేదలకు పంచడమే ఇందిరమ్మ రాజ్యం. సభలోనే ధరణి గురించి మేం అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేకపోయారు. ఇంకా ధరణి గురించి కేసీఆర్ ఏం చర్చిస్తారు..? నేను మూడు సార్లు గెలిచినా మధిర సమస్యల పరిష్కారానికి కృషి చేశాను. పదేళ్లల్లో కేసీఆర్ అప్పులు తప్ప చేసిందేముంది..? ఏమైనా అంటే కాళేశ్వరం అంటారు.. కాళేశ్వరం ఏమైందో చూశారుగా..?

# ఆరు గ్యారెంటీలతో సకల జన సంక్షేమం

**దొరలను గద్దె దింపాల్సిందే**

**నిస్వార్థపరుడు కూనంనేని గెలిపించండి**

**సిపిఐ గెలుపే లక్ష్యంగా పనిచేయండి**

**పాల్వంచ, కొత్తగూడెం, సుజాతనగర్లో సిపిఐ, కాంగ్రెస్ భారీ రోడ్డు షో పోటెత్తిన జనం**

**హాజరైన పొంగులేటి, తుమ్మల, కూనంనేని**



భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : ఆరు గ్యారెంటీలతో రాష్ట్రంలోని సకల జనులకు సంక్షేమ ఫలాలు అందనున్నాయని కాంగ్రెస్, సిపిఐ నాయకులు తెలిపారు. రైతుకు గిట్టుబాటు, మహిళలకు సంక్షేమం, యువతకు ఉపాధి కాంగ్రెస్ మిత్ర పక్షాల గెలుపుతోనే సాధ్యమవుతుందని వారు తెలిపారు. కొత్తగూడెం సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు విజయాన్ని కాంక్షిస్తూ కాంగ్రెస్ నాయకులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కూనంనేని సాంబశివరావు మంగళవారం పాల్వంచ, కొత్తగూడెం, సుజాతనగర్ లో భారీ రోడ్డు షో నిర్వహించారు. రోడ్డు షోకు భారీగా జనం తరలి వచ్చారు. ప్రధాన వీధులు జన సంద్రాన్ని తలపించాయి. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ప్రధానమైన ఆరు హామీలను నెరవేరుస్తామని ఆయన తెలిపారు. ప్రతి మహిళ ఖాతాలో ప్రతి నెల రూ. 2,500 జమ చేస్తామని, ప్రతి మహిళకు బస్సులో ఉచిత ప్రయాణం కల్పిస్తామన్నారు. రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తామన్నారు. రైతు భరోసా పేరుతో రూ. 15వేల పెట్టుబడి సాయం అందించడంతో పాటు కౌలు రైతులకు రూ. 12వేలు అందిస్తామని తెలిపారు. ధాన్యం గిట్టుబాటు ధరకు రూ.500 అదనంగా కలిపి ఇస్తామని పొంగులేటి తెలిపారు. కాంగ్రెస్, సిపిఐ మిత్ర పక్షాలుగా పోటీ చేస్తున్నాయని కాంగ్రెస్ అధికారంలోకి రావాలంటే ఇక్కడ కూనంనేని గెలిపించాలన్నారు. కాంగ్రెస్, సిపిఐ ఇప్పుడు వేరు కాదని సాంబశివరావు, తుమ్మల, నేను ముగ్గురం ఒక్కటేనని పార్టీ నిర్ణయాలు గెలుపు కోసం మూడు చోట్ల పోటీ చేస్తున్నామని పొంగులేటి తెలిపారు. కాంగ్రెస్ గెలవాలంటే కొత్తగూడెం నియోజక వర్గంలో కంకి కొడవలి గుర్తుకు ఓటేయాలని పొంగులేటి సూచించారు. తుమ్మల మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న అరాచక పాలనకు అంతం పలకాలన్నారు. సీతారామ ప్రాజెక్టుతో ఈ ప్రాంతం మొత్తం సస్య శ్యామలం కానుందని సీతారామ పూర్తి చేసుకోవాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని ఆయన కోరారు. 118 నియోజక వర్గాలలో కాంగ్రెస్ పార్టీకి సిపిఐ పార్టీ ఓట్లు వేస్తుందని ఇక్కడ కూడా కంకి కొడవలి గుర్తుకు ఓటు వేస్తే చేతి గుర్తుకు వేసినట్లేనని తుమ్మల తెలిపారు. సాంబశివరావు నాలుగు దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉన్న నిస్వార్ధ పరుడని నిరంతరం ప్రజల కోసం పాటుపడుతున్న వ్యక్తి అన్నారు. అధికార పక్షానికి ఓటేస్తే అది దొరల గడికి చేరుతుందని కంకి కొడవలికి ఓటేస్తే అవి హస్తం గుర్తుకు పడినట్లేనని కాంగ్రెస్ కార్యకర్తలు గుర్తుంచుకోవాలన్నారు. అభ్యర్థి కూనంనేని మాట్లాడుతూ నిస్వార్థంగా ఈ ప్రాంతాభివృద్ధికి కృషి చేశానన్నారు. కాంగ్రెస్, సిపిఐ గెలుపు ఈ రాష్ట్రంలో ఒక గొప్ప మలుపుకు కారణం అవుతుందని ప్రతి ఇంటికి సంక్షేమం చేరుతుందన్నారు. కంకి కొడవలి గుర్తుకు ఓటేసి గెలిపించి తద్వారా కాంగ్రెస్ అధికారంలో వచ్చేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన తెలిపారు. కొత్తగూడెంలో కూనంనేని గెలుపు కాంగ్రెస్ గెలుపుగా భావించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, కాంగ్రెస్, సిపిఎం, టిడిపి, టిజెఎస్ నాయకులు పాల్గొన్నారు.